గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 29-12-2020**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2020-12-29 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2020-12-30 | 2020-12-31 | 2021-01-01 | 2021-01-02 | 2021-01-03 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.0 | 28.1 | 28.3 | 27.7 | 28.4 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 20.3 | 21.3 | 19.4 | 19.7 | 19.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 91 | 92 | 94 | 95 | 94 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 49 | 54 | 54 | 49 | 50 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 5.1 | 5.4 | 5.6 | 5.8 | 5.9 |
| గాలి దిశ (డిగ్రీ) | 68 | 68 | 68 | 70 | 68 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 1 | 2 | 2 | 0 | 2 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని ఉండి గరిష్ఠ ఉష్ణోగ్రతలు 27-28 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 19-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా. /లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం జిల్లా అంతట పొడి వాతావరణం నెలకొని ఉన్నందున వేరుశనగలో తామర పురుగులు ఆశించడం ద్వారా మొవ్వకుళ్ళు తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా పొలం లోపల మరియు పొలం వెలుపల పార్ధీనియం వంటి కలుపు మొక్కలు లేకుండా నివారించుకోవాలి. మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి చొ.న. విత్తిన 30 రోజులకు ఒకసారి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గుతున్నందున వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా బీమ్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం వరిలో జింకు ధాతు లోపం కనిపించే అవకాశం వుంది. నివారణకు 2 గ్రా. జింకు సల్ఫేట్ మరియు 10 గ్రా. యూరియా/లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| బ్లాక్ గ్రామ్ | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మినుము పంటలో పొగాకు లద్దె పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ @ 1.5 గ్రా./ లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి (లేక) 100 గ్రా. థయోడికార్బ్ 5-10 కేజీల తవుడు + 1 కేజీ బెల్లం కలిపి విషపు ఎరలను తయారు చేసుకొని సాయంత్రం వేళల పొలంలో అక్కడక్కడా పెట్టుకోవాలి. |
| నువ్వులు | ప్రస్తుతం నువ్వులు వేసుకోవడానికి సిద్ధపడుతున్న రైతులు వై. ఎల్. ఎం.- 66, వై. ఎల్. ఎం.- 17 మరియు శ్వేత వంటి రకాలను ఎన్నుకొని థైరామ్ (లేక) కాప్టాన్ 3 గ్రా./ కిలో విత్తనానికి చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయతొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం ఉంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మావిడి | • పచ్చి పూత దశలో వున్న మామిడి పంటలో ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీటరు (లేక) డైమీథోయేట్ 2 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |

## కోళ్లు ప్రత్యేక సలహా:

| కోళ్లు | కోళ్లు ప్రత్యేక సలహా |
|---|---|
| చికెన్ | • ప్రస్తుతం రాత్రి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు తగ్గుతూ ఉన్నందున కోళ్ళ షెడ్లలో సాధారణ ఉష్ణోగ్రతలు ఉండేలా ఇన్ఫ్రా రెడ్ బల్బులు గాని కృత్రిమ ఇంకుబేటర్ల ద్వారా గాని సాధారణ ఉష్ణోగ్రతలను ఉండేలా చూసి కోళ్ళ షెడ్లలో సరైన గాలి, వెలుతురు సోకేలా చర్యలు తీసుకోవాలి. |